# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 162 ఆదివారం | 26 మంగళవారం 2023 | పేజీలు : 08 | వెల రూ. 5




2లో..

## కన్నుల పండువగా మెట్ల పూజ

- ఆకట్టుకున్న అయ్యప్పకు లక్ష పుష్పార్చన
- మహా దివ్య పడిపూజ మహెూత్సవం
- శరణు ఘోషతో మారుమోగిన ఆలయం
- హాజరైన అయ్యప్ప మాలధారులు, భక్తులు





# నరకం కనిపిస్తోంది..

### అభివృద్ధి పేరిట విధ్వంసం

- సంవత్సర కాలంగా సా..గుతున్న రహదారి నిర్మాణం
- ఇబ్బందులు పడుతున్న అండర్ రైల్వే గేటు ప్రాంత వాసులు
- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న పాలకులు

వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని అండర్ రైల్వే గేటు ప్రాంతంలో అభివృద్ధి పేరిట విధ్వంసం సృష్టించారు. స్మార్ట్ రోడ్డు అంటూ సాకరాశికుంట నుంచి రంగశాయిపేట జంక్షన్ వరకు ఉన్న ఒకే ఒక రహదారిని ధ్వంసం చేశారు. రోడ్డు వెడల్పు చేస్తున్నామంటూ రహదారికి ఇరువైపుల మూరెడు లోతు మట్టిని తొలగించి ఈ ప్రాంతాన్ని బొందల గడ్డగా మార్చారు. దీంతో ఎటు చూసినా మట్టి కుప్పలు, పెద్ద పెద్ద కందకాలే దర్శనమిస్తున్నాయి. అక్కడక్కడ రహదారి నిర్మాణం చేసినా పనులు అసంపూర్తిగా మిగలడంతో ఇబ్బందులు తప్పడంలేదు. ఈ రహదారిపై ప్రయాణించడం నరకాన్ని తలపిస్తోందంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరకాలంగా సా..గుతున్న పనులతో రహదారికి ఇరువైపుల ఉన్న వ్యాపారులు కొనుగోలు దారులు లేక ఆర్థికంగా చితికిపోతున్నారు. ఈ రహదారిపైనుంచే పాలకులు, అధికారులు ఎంతో మంది నిత్యం ఇబ్బందులు పడుతూ ప్రయాణిస్తున్నా త్వరితగతిన రహదారిని నిర్మించేందుకు మాత్రం చర్యలు చేపట్టడంలేదన్న ఆరోపణలున్నాయి. - వరంగల్ వాయిస్, కరీమాబాద్

వివరాలు 2లో..



8లో

## నిరుపేదల కళ్లల్లో వెలుగులు నింపుతాం

- మంత్రి కొండా సురేఖ
- గ్రేటర్ పరిధిలో సుడిగాలి పర్యటన
- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

## ప్రజాపాలన అందించాలి

- అధికారులు అంకితభావంతో పనిచేయాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



8లో




2లో..

## పేదలకోసం పోరాటం ఆగదు

- కేసీఆర్ లాగే కేంద్రంలో మోడీని గద్దె దించుతాం..
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
- ఘనంగా 99వ వార్షికోత్సవం
- వరంగల్ లో 99 మీటర్ల ఎర్ర జెండాతో ప్రదర్శన

# నరకం కనిపిస్తోంది..

**అభివృద్ధి పేరిట విధ్వంసం**

**గత సంవత్సర కాలంగా సాగుతున్న రహదారి నిర్మాణం**

**ఇబ్బందులు పడుతున్న అండర్ రైల్వే గేటు ప్రాంత వాసులు**

**చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న పాలకులు**

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ నగర పరిధిలోని అండర్ రైల్వే గేటు ప్రాంతంపై పాలకులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారు. వరంగల్ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గంలో 2.50 లక్షలమంది ఓటర్లు ఉండగా సుమారు లక్ష మంది ఓటర్లు ఈ ప్రాంతానికి చెందిన వారే అయినప్పటికీ ఈ ప్రాంతం మాత్రం అభివృద్ధికి దూరంగానే ఉంటుంది. అండర్ రైల్వే గేటు ప్రాంతంలో శాంతినగర్, కరీమాబాద్, శివనగర్, ఎస్ ఆర్ ఆర్ తోట, ఉర్సు, బీరన్న కుంట, చెట్లోళ్లగడ్డ, తదితర ప్రాంతాల్లో సుమారు రెండు లక్షలకుపైగా జనం నివసిస్తున్నా ఇక్కడ అభివృద్ధి అంతంత మాత్రంగానే జరుగుతోందని స్థానికులు బాహాటంగా ఆరోపిస్తున్నారు. రహదారి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలంటూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుసుమ సతీష్ బాబు ఆధ్వర్యంలో పలుమార్లు నిరసనలు, నిరహార దీక్షలు చేపట్టినా అప్పటి పాలకులు స్పందించకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఓల్డ్ సిటీగానే..

ఈ ప్రాంతంలో అభివృద్ధి అటకెక్కడంతో ఓల్డ్ సిటీగానే ఈ ప్రాంతం ఇంకా కొనసాగుతోంది. ఇక్కడి పలు ఏరియాల్లో ఇప్పటికీ పాత కాలపు నాటి నివాస గృహాలు, మట్టితో కట్టిన గోడలు, అప్పటి రహదారులు, మురుగు కాలువలే దర్శనమిస్తున్నాయి. నగరంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నా ఈ ప్రాంతంపై పాలకుల నిర్లక్ష్యపు నీడలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికీ ఈ ప్రాంతానికి బస్సు సౌకర్యమే లేదంటే ఈ ప్రాంతం ఎంత వెనుకబడి ఉందో అర్థమవుతోంది.

### సా..గుతున్న పనులు..

రాకరాక అండర్ రైల్వే గేటు ప్రాంతంలో సాకరాశి కుంట ఫ్లై ఓవర్ నుంచి రంగశాయిపేట జంక్షన్ వరకు స్మార్ట్ సిటీలో భాగంగా రహదారి మంజూరైనా ఆ పనులు సంవత్సరం దాటినా సా..గుతూనే ఉన్నాయి. అండర్ రైల్వే గేటు ప్రాంతంలో ఉన్న ఒకే ఒక రహదారి ధ్వంసం కావడంతో రాకపోకలకు ఈ ప్రాంత ప్రజలు నరకాన్ని చూస్తున్నారు. తమ వాహనం ఏ గుంతలో పడుతుందోన్న ఆందోళనలో వాహనదారులున్నారు.



### పెండింగ్‌లో నాలా పనులు..

సాకరాశి కుంట నాలాపై నిర్మించిన పనులు ఇప్పటికీ పెండింగ్ లోనే ఉన్నాయి. కాలువకు ఇరు వైపుల సైడ్ బర్మ్ లు నిర్మించకపోవడంతో వాహన దారులకు ఇబ్బందులు తప్పడం లేదు. కాలువకు రెండు వైపుల మట్టి కుప్పలు పోసి ప్రమాదాలను అరికట్టేందుకు తాత్కాలిక ఏర్పాట్లు చేశారు. ఇటీవల గ్రేటర్ వరంగల్ కమిషనర్ రిజ్వానా బాషా ఈ ప్రాంతాన్ని పర్యటించినప్పటికీ అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారింది. సాకరాశి కుంట నాలా నుంచి ఫ్లై ఓవర్ బ్రిడ్జి వరకు రహదారి నిర్మాణం కోసం పోసిన కంకర తేలి బాట సారులకు చుక్కలు చూపిస్తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

### పట్టించుకోని బల్దియా పాలకవర్గం..

సంవత్సకాలంగా సాకరాశి కుంట నాలా పనులు సాగుతున్న బల్దియా పాలకవర్గం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ప్రజా ధనంతో ఏసీ గదులు, ఏసీ కార్లలో ఊరేగుతున్న బల్దియా పాలకవర్గం ఒక్క సారి అండర్ రైల్వే గేటు ప్రాంతంలో పర్యటించి ఈ ప్రాంత ప్రజల సమస్యలు తీర్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే ప్రజలనుంచి ప్రతిఘటన ఎదుర్కోక తప్పదని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా బల్దియా కార్యాలయంలో సమీక్షలకే పరిమితం కాకుండా ప్రజా సమస్యలపై స్పందించాలని కోరుతున్నారు.

# కన్నుల పండువగా మెట్ల పూజ

**ఆకట్టుకున్న అయ్యప్పకు లక్ష పుష్పార్చన**

**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో మహా దివ్య పడిపూజ మహెూత్సవం, లక్ష పుష్పార్చన కన్నుల పండుగగా కొనసాగింది. గురు స్వామి ఇందుర్తి జానకి రామారావు ఆధ్వర్యంలో ఎండపల్లి మల్లారెడ్డి దంపతులు మహా దివ్య పడిపూజ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పడిపూజలో అయ్యప్ప స్వాములు భక్తి పాటలు భజనలు ఆకట్టుకోగా శరణు ఘోషతో మారుమోగింది. అనంతరం ఏర్పాటు చేసిన లక్ష పుష్పార్చన కార్యక్రమంలో భక్తులు, అయ్యప్ప మాలధారులు పెద్ద ఎత్తున పాల్గొని అయ్యప్పకు పూలాభిషేకం నిర్వహించారు. 18మెట్ల పూజ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర సేవా సమితి అధ్యక్షుడు నేరెళ్ల అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తవుటం కరుణాకర్, ఉపాధ్యక్షులు ఎండపల్లి మల్లారెడ్డి, నంగునూరి సాగర్ గుప్తా, కోశాధికారి మాటం కుమార్ స్వామి, కార్యదర్శి జక్కు కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శి విజయగిరి చంద్రసేనా, డైరెక్టర్లు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

### వైభవంగా అయ్యప్పశోభాయాత్ర..

**వరంగల్ వాయిస్, కాటారం :** మండల కేంద్రంలో అయ్యప్ప మాలధారణ స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి శోభయాత్ర కన్నుల పండువగా నిర్వహించారు. స్థానిక శ్రీ ఆనంద ధర్మ శాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఉత్సవ మూర్తిని ఊరేగింపు కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వామివారిని స్వాగతం పలుకుతూ స్వామిని దర్శించుకోని వేడుకున్నారు. మాలధారణ స్వాముల నృత్యల తో శరణ ఘోషతో కాటారం పురవీధుల్లో ఊరేగింపు చేసి అనంతరం పవిత్ర శైవక్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర క్షేత్రం త్రివేణి సంఘమంలో స్వామి వారికి జలాభిషేకంతో ప్రత్యేక విశేష పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి భాను ప్రసాద్ శర్మ, ఆలయ వ్యవస్థాపకుడు బచ్చు అశోక్ గుప్తా, ఆలయ కమిటీ అధ్యక్షుడు బచ్చు ప్రకాష్, గురుస్వాములు పిచర రామకృష్ణ రావు, బొమ్మ ప్రభాకర్, అయిత వెంకన్న, చీమల రాజు, జక్కు మొగిలి, ముస్కామల్ల సత్యనారాయణ, జక్కు రాకేష్, మేకల అశోక్, గద్దె రవీందర్, దంద్రు రాజయ్య, కొట్టె ప్రభాకర్, పసుల మొగిలి తదితరులు మలాధారణ స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## తెలంగాణ ఉమెన్ రైట్స్ అధ్యక్షుడిగా బాలినే శ్రీనివాసరావు



**వరంగల్ వాయిన్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర ఉమెన్ రైట్స్ అధ్యక్షుడిగా బాలనేని శ్రీనివాసరావును నియమిస్తూ ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రతినిధులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బాలినే శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరిగే అన్యాయాలు, అక్రమాలను నిలదీస్తానని, సామాన్యులకు న్యాయం జరిగే విధంగా అవగాహన కల్పిస్తామన్నారు. ముఖ్యంగా స్త్రీలపై జరిగే అన్యాయాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరికి సమన్యాయం జరిగినప్పుడే ఈ సమాజం బాగు పడినట్లని తెలిపారు. నాకు ఇంత పెద్ద బాధ్యతలు అప్పగించిన సన్నిషాకి, రేణు మిరాణికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రపంచ దేశాలతో తెలంగాణ పోటీ పడాలని, అందుకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. మా దృష్టికి ఎలాంటి సంఘటనలు వచ్చినా వారు ఎంత పెద్దవారైనా వదిలి పెట్టేది లేదన్నారు. అందరికీ ఒకే చట్టం ఒకే న్యాయం జరిగే విధంగా చూస్తానని తెలంగాణ ఉమెన్ రైట్స్ అధ్యక్షుడు బాలినె శ్రీనివాసరావు హామీ ఇచ్చారు.

# పేదలకోసం పోరాటం ఆగదు




**వరంగల్ వాయిన్, వరంగల్ :** పేద ప్రజల హక్కుల సాధన కోసం సీపీఐ చేస్తున్న పోరాటం ఆగదని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సీపీఐ 99వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి చౌరస్తా మీదుగా పోచమ్మ మైదానం వరకు 99 మీటర్ల భారీ ఎర్ర జెండాతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సీపీఐ నాయకులు కేక్ కట్ చేసి వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోచమ్మ మైదానం సెంటర్ లో జిల్లా కార్యదర్శి మేకల రవి అధ్యక్షతన జరిగిన సభలో తక్కల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ డిసెంబర్ 26, 1925లో ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో ప్రారంభమైన భారత కమ్యూనిస్టు పార్టీ అనేక సవాళ్లను ఎదుర్కొంటూ పేద ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. సీపీఐ 98 సంవత్సరాలు పూర్తి చేసుకుని 99వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా కూడు, గూడు లేనటువంటి నిరుపేద ప్రజలకు అండగా ఎర్రజెండా ముందు ఉంటుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణాలు ఇచ్చి, లక్షలాది ఎకరాలను పేద ప్రజలకు భూమిని పంపిణీ చేసిన చరిత్ర సీపీఐ పార్టీకి తప్ప ఏ ఇతర పార్టీలకు లేదన్నారు. నేడు దేశ సంపదను ఆధాని, అంబానీలకు దోచి పెడుతూ, వారికి రాయితీలు ఇస్తూ రైతులని, కార్మికుల్ని, పేద ప్రజల నడ్డి విరుస్తూ, వారి సంక్షేమాన్ని మోడీ ప్రభుత్వం గాలికి వదిలేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా పాలక వర్గాలు ఉన్నత వర్గాలకు ఊడిగం చేయడం మానుకొని పేద ప్రజలకు న్యాయం చేసే దిశగా పాలన కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, సహాయ కార్యదర్శి షేక్ బాష్ మియా, జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స రవీందర్, దండు లక్ష్మణ్, గన్నారపు రమేష్, తోట చంద్రకళ, వీరగోని శంకరయ్య, గుండె బద్రి , జన్ను రవి,గోవర్దనా చారి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ల్యాదల్ల శరత్, నాయకులు యండి అక్బర్ పాషా, ఓర్సు రాజు, పరికిరాల రమేష్, యండి యాకూబ్ అంజద్ తదితరులు పాల్గొన్నారు.

### హనుమకొండలో..

భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వార్షికోత్సవం సందర్భంగా హనుమకొండలో భారీ ప్రదర్శన, సభ నిర్వహించారు. స్థానిక వెయ్యి స్థంభాల దేవాలయం నుంచి చౌరస్తా మీదుగా పబ్లిక్ గార్డెన్ వరకు ప్రదర్శన నిర్వహించిన అనంతరం నేరేళ్ల వేణు మాధవ్ ఆడిటోరియంలో జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సభలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు మండ సదాలక్ష్మి, ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, నకీర్త ఓదెలు, మునిగాల భిక్షపతి, కొట్టెపాక రవి, బాషబోయిన సంతోష్, మాలోతు శంకర్, కామెర వెంకట రమణ, జక్కు రాజు గౌడ్, కండె నర్సయ్య, రాసమల్ల దీనా, బత్తిని సదానందం, ప్రణీత్ గౌడ్, వేల్పుల చరణ్ పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన కలెక్టర్ సిక్తా పట్నాయక్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్ర అటవీ, పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మంగళవారం నూతన రెవెన్యూ గెస్ట్ హౌస్ లో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ తహసీల్దార్ల అసోసియేషన్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా మహమ్మద్ ఇక్బాల్



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** తెలంగాణ రాష్ట్ర తహసీల్దార్స్ అసోసియేషన్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా వరంగల్ తహసీల్దార్ మహమ్మద్ ఇక్బాల్ ఎన్నికయ్యారు. అదే విధంగా ఆర్గనైజింగ్ సెక్రటరీగా వరంగల్ జిల్లా అయినవోలు తహసీల్దార్ కె.విక్రమ్ కుమార్ నియమితులయ్యారు. హైదరాబాదులో జరిగిన రాష్ట్ర సంఘం ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రత్యేక స్థానం కల్పించారు. రాష్ట్ర నాయకులు లచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా రాములు, సెక్రటరీగా పూల్ సింగ్, పాక రమేష్ లను నియమిస్తూ అదే విధంగా అసోసియేట్ ప్రెసిడెంట్ గా మహ్మద్ ఇక్బాల్ ను, ఆర్గనైజింగ్ సెక్రటరీగా విక్రమ్ కుమార్ ను నియమించారు.

## ఘనంగా దత్త జయంతి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** దత్త జయంతి సందర్భంగా హనుమకొండ షిరిడి సాయిబాబా మందిరంలో మంగళవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా కార్యక్రమాలను నిర్వహించారు. మందిరంలో కిషోర్ శర్మ, మణిశర్మ, చందుల ఆధ్వర్యంలో ఉదయం మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరిగింది. మధ్యాహ్న హారతి అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాలను మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్, ధర్మకర్తలు నిమ్మల శ్రీనివాస్, వెయ్యి గండ్ల రమేష్, డాక్టర్ పూస సురేష్ కుమార్ తదితరులు పర్యవేక్షించారు.

## హాకీ జట్టు కెప్టెన్‌గా వరుణ్ తేజ్



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణానికి చెందిన బొట్ల వరుణ్ తేజ్ కాకతీయ విశ్వవిద్యాలయంలో బీటెక్ చదువుతూ పురుషుల హాకీ జట్టు విభాగానికి కెప్టెన్గా నియమితులైనారు. తమిళనాడు రాష్ట్రంలోని తిరుచిరాలపల్లి భారతి దాసన్ యూనివర్సిటీలోఈ నెల 30 వరకు నిర్వహించే సౌత్ జోన్ ఇంటర్ పురుషుల హాకీ క్రీడలో కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి హాకీ జట్టు కెప్టెన్ గా బొట్ల వరుణ్ తేజ్ సారథ్యం వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా పరకాల పట్టణంలోని పలువురు వరుణ్ తేజ్ కు అభినందనలు తెలియజేశారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**వరంగల్ వాయిస్, పరకాల :** ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని పరకాల నియోజకవర్గంలో పగడ్బందీగా నిర్వహించి ప్రజలు లబ్ధిదారులు ఇబ్బందులకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు పరకాల నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులతో నియోజకవర్గ స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు చేరువగా పాలనను అందించేందుకు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీలను అందజేసేందుకే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 28 నుంచి జనవరి 6వరకు ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపడుతున్నదని అన్నారు. నేను బలంగా నమ్మేది లెజిస్లేటివ్, ఎగ్జిక్యూటివ్ లనని ఈ రెండు కలిసి పని చేసినప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని అధికారులు ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకొని సామాజిక బాధ్యతగా పనిచేసి పరకాల నియోజక వర్గంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఇతర నియోజకవర్గాల కంటే ముందుండేలా పోటీపడి పకడ్బందీగా నిర్వహించాలని ఆయన అన్నారు. గ్రామ వార్డు సభల నిర్వహణకు షెడ్యూల్ తయారుచేసి ముందుగానే గ్రామ వార్డులకు సమాచారం అందించాలన్నారు. నియోజక వర్గంలోని ప్రతీ గ్రామ పంచాయతీ, వార్డులలో గ్రామ వార్డు సభలు సమర్థవంతంగా నిర్వహించే విధంగా ప్రణాళికతో ముందుకు పోవాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా జనవరి 6వ తేదీ నాటికి అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి అన్ని గ్రామాలలో పూర్తి చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు అందుకు రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపల్, పౌరసరఫరాలు, వైద్య ఆరోగ్యశాఖ, విద్యా, విద్యుత్, వ్యవసాయ తదితర శాఖలను సమన్వయం చేసుకొని బృందాలుగా ఏర్పడి గ్రామ సభలలో ప్రజల నుంచి దరఖాస్తు స్వీకరించెలా ప్రణాళిక రూపొందించుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తుదారులు గ్రామ సభకు ముందు రోజే దరఖాస్తు పత్రాలు నింపుకొని గ్రామ సభకు వచ్చే విధంగా దరఖాస్తులను ప్రజలకు ఒకరోజు ముందే అందజేసి వాటిని నింపుకొని గ్రామ సభలకు వచ్చే విధంగా చూడాలన్నారు. ఒకరోజు ముందు ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులలో దండోరా వేసి ప్రచారం వేయించాలన్నారు. దరఖాస్తులను అందజేసేందుకు గ్రామ సభలకు వచ్చే మహిళల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామసభల వద్ద మౌలిక వసతులు కల్పించాలన్నారు.

## మనుస్మృతి ప్రతులు దహనం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు మనుస్మృతి ప్రతుల దహన కార్యక్రమం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘం జిల్లా సర్పంచ్ ఫోరం జిల్లా అధ్యక్షుడు బోడ లక్ష్మణ్ నాయక్, కవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి పాల్గొని మాట్లాడారు. మెజారిటీ ప్రజలకు మానవ హక్కులను మృగ్యం చేసేది మను స్మృతి అని అన్నారు. మానవ హక్కుల కోసం జీవితాంతం పోరాడిన బాబాసాహెబ్ అంబేద్కర్ తన ఉద్యమ తొలినాళ్లలోనే మను స్మృతిని బహిరంగంగా తగలబెట్టారని చెప్పారు. 1927 డిసెంబర్ 25న అంటే 96ఏళ్ల క్రితం మహద్ చెరువు పోరాటం సందర్భంగా దాన్ని దహనం చేశారు. మహద్ చెరువులోని నీటిపై దళితులకు కూడా హక్కు ఉందని చాటడానికి జరిగిన పోరాటం అది గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు మందుల మహేందర్, వడ్డెర సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గుంజే హనుమంతు, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి చీపిరి యాకయ్య, చేపూరి గణేష్, నాగేల్లి సురేష్, మహంకాళి యాకన్న, మరికంటి వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

## క్రీడాకారిణి దేవికకు సత్కారం




**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగంరలోని 42వ డివిజన్ రంగశాయిపేటకు చెందిన బోగోజు శ్రవణ్–రాజశ్రీ దంపతుల కుమార్తె బోగోజు దేవిక ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ చెస్ టోర్నమెంట్ లో గెలుపొంది విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని 42వ డివిజన్ కార్పొరేటర్ "గుండు చందన పూర్ణచందర్" అన్నారు. మంగళవారం ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ చేస్ టోర్నమెంట్ కు కాకతీయ యూనివర్సిటీ నుంచి మన రంగశాయిపేటకు చెందిన కేయూ విద్యార్థిని బోగోజు దేవిక ఎంపికైందున 42వ డివిజన్ కార్పొరేటర్ "గుండు చందన పూర్ణచందర్" కుమారి "దేవిక" ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ రంగసాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుంటూ చిన్నతనం నుంచే దేవిక చెస్ క్రీడ పట్ల ఆసక్తి కనబరిచి అనేక జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్ లలో పాల్గొని అనేక విజయాలు సాధించారని అన్నారు. పేద మధ్యతరగతికి చెందిన దేవిక ఇప్పుడు చెన్నైలో జరుగుతున్న ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ టోర్నమెంట్‌లో కూడా విజయం సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కుమారి దేవికను ఆదర్శంగా తీసుకొని విద్యార్థిని విద్యార్థులంతా కూడా వివిధ క్రీడా రంగాలలో ముందుకు వెళ్లాలని తద్వారా మన రంగశాయిపేట ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

# భూ కుంభకోణాలపై విచారణ చేయాలి

### ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాచర్ల బాలరాజు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** నూతన రాష్ట్ర ప్రభుత్వం గత కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ పేరును మార్చుతూ భూమాతగా ప్రకటించింది. పోర్టల్ పేరు మారినంత మాత్రాన ఆక్రమణకు గురైన భూములు తిరిగి రావని, దురాక్రమలకు గురైన భూములను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని అఖిలభారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర కమిటీ సభ్యుడు రాచర్ల బాలరాజు నూతన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఉచిత పట్టా పాస్ బుక్కులు ఇస్తామని చెప్పి, సాదా బైనామా పేరా మొదలుపెట్టిన మోసాలు అంతా ఇంతా కాదని ఆయన అన్నారు. 2020నవంబర్ లో తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ద్వారా కేసీఆర్ ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, పెత్తందారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూ ఆక్రమణ దారులు ప్రజల భూములను ఆక్రమించి ప్రైవేటు భూములుగా మార్చుకున్నారని ఆరోపించారు. దీనివల్ల గ్రామాల్లో నూతన భూస్వామ్య వర్గం ఏర్పడి, ప్రజలపై దాడులు దౌర్జన్యాలు పెరిగాయని ఆయన అన్నారు. వీటిని గుర్తించి తిరిగి స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్నా వారు డిమాండ్ చేశారు. ధరణి పోర్టల్ వల్ల అనేక రైతు కుటుంబాలు ఆగమయ్యాయని, రైతుల ఒకరి భూములు మరొకరి పేరున మార్చడం నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల వారి పిల్లల వివాహాలు జరుగక రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వ స్వార్థపర



విధానాల వల్ల గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా విచ్ఛిన్నమై ప్రజలకు, రైతులకు జవాబుదారీ ఎవరనేది ప్రశ్నార్థకంగా మారిందని ఆయన అన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే వీఆర్ఓ వ్యవస్థను రద్దు చేయడం వల్ల రైతులు ప్రతి సమస్యకు జిల్లా కలెక్టర్ వద్దకు అక్కడ కాకపోతే హైదరాబాద్ సీసీఎల్ఏ ఆఫీసుకు పోవాల్సిన దీన పరిస్థితి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. తిరిగి గ్రామాల్లో వీఆర్వో వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మహిళా ఉద్యోగులకు సీఎం అండగా నిలవాలి

## ప్రజావాణికి తరలిన స్పౌజ్ బాధితులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్రంలో పలు పథకాలతో మహిళలకు అండగా ఉంటున్నట్లే.. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములవుతున్న మహిళా ఉపాధ్యాయులకు అండగా ఉండాలని రాష్ట్ర స్పౌజ్ ఫోరం బాధ్యులు కండకట్ల సురేష్, అనిత, గౌసియా, సంధ్య కోరారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో పాల్గొనడానికి హనుమకొండ నుంచి మంగళవారం ఉదయం పలువురు స్పౌజ్ బాధితులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న చర్యలతో స్పౌజ్ ఉపాధ్యాయులు రెండేళ్ల నుంచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పౌజ్ బదిలీల పరంగా జారీ చేసిన ఉత్తర్వులను 33జిల్లాల్లో అమలు చేయకుండా 13 జిల్లాలను వదిలివేసి ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడిందని ఆరోపించారు. శాంతియుతంగా నిరసనలు తెలిపి పలుమార్లు విన్నపాలు చేసిన గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో చాలామంది మహిళా ఉపాధ్యాయులు తీవ్ర అనారోగ్యానికి గురైనారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో స్పౌజ్ బాధితులకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా అసెంబ్లీలో స్పౌజ్ తో పాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారులతో వెంటనే ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేసి స్పౌజ్ బాధితులకు బదిలీల ఉత్తర్వులను జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్పౌజ్ బాధితులు వేణు, నర్సయ్య, శ్రీనివాస్, సదానందం, రవీందర్ రావు, సాంబమూర్తి పాల్గొన్నారు.

## గోడపత్రిక ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, నయీంనగర్:** ధర్మ టీచర్స్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవానికి సంబంధించిన ఆహ్వాన గోడపత్రికను హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఆదర్శకాలనీలోని ఉచిత స్టడీ సర్కిల్ అభినిలయంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నయీంనగర్ యూనిట్ ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల వేణు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యారంగ చరిత్రలో బీసీ, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులంతా ఏకమై "ధర్మ టీచర్స్ యూనియన్" గొడుగు కింద చేరి వారి హక్కుల సాధనతో పాటు బహుజన మహనీయుల వారసత్వాన్ని తరగతి గదిలో తరగతి బయట సమాజానికి బోధించాల్సిన అవసరం ఉన్నదన్నారు. హైదరాబాదులోని ఎస్వీకే హాల్ లో జనవరి 7న జరిగే డీటీయూ(ధర్మ టీచర్స్ యూనియన్) ఆవిర్భావం విద్యారంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టం అవుతుందని, ఇంత మంచి కార్యక్రమానికి మా వైపు నుంచి అన్ని అండదండలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజేఎస్ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం బాధ్యులు బిరుదుల రాజేష్, హనుమకొండ, వరంగల్, జనగామ ధర్మ టీచర్స్ యూనియన్ ఇంచార్జి దామెర ఉపేందర్, భూపాలపల్లి జిల్లా బాధ్యులు దాసరపు శ్యామ్ సుందర్, హనుమకొండ జిల్లా బాధ్యులు జే.సంజీవ్ కుమార్, దరిగి కుమార్, జనగామ జిల్లా బాధ్యులు సిద్ధంకి బాబు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగులపై ప్రభుత్వం శ్రద్ధ చూపాలి



**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి :** విద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతలు కుందావజ్జల కృష్ణమూర్తి సహకారంతో బహుల వైకల్యంతో బాధపడుతున్న హసన్ పర్తి మండలం ముచ్చర్ల నాగారానికి చెందిన ఐదు సంవత్సరాల దివ్యాంగ బాలుడు కుంట ఆదర్శ్ కు రూ.5000 విలువైన ప్రీమియం వాకర్ ను, సీతంపేట గ్రామానికి చెందిన మూడు సంవత్సరాల దివ్యాంగ బాలిక బి.ఉషశ్రీ కి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5000లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్లా మహేందర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్లా మహేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం మానసిక దివ్యాంగ బాలలపై ప్రత్యేక శ్రద్ధ చూపి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు వైకల్యానికి గురైన పిల్లలను భారంగా భావించకుండా వారిని ప్రేమతో పెంచాలని కోరారు. ఈ సందర్భంగా దాతలు కృష్ణమూర్తికి కృతజ్ఞతలు తెలిపారు. ఎక్సైజ్ కాలనీ, హనుమకొండలో జరిగిన ఈ సమావేశంలో ఫౌండేషన్ కార్యదర్శి కలకోట్ల నరేందర్, సభ్యులు గజ్జల స్వరూపరాణి, వైద్యుల వాణిరాణి, ఏ.రాజశ్రీ, జి.విష్ణుమూర్తి, సారయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం




**వరంగల్ వాయిస్, మరిపెడ :** భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవం మరిపెడ మండల కేంద్రంలో స్థానిక గెస్ట్ హౌస్ ముందు మరిపెడ మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు కార్మిక, శ్రామిక, ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తూ 100 సంవత్సరాలు బతికున్న పార్టీ సీపీఐ అని అన్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూనే ప్రజా పోరాటాలలో ముందుంటామని పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యుడు ఎండీ అబ్దుల్ రషీద్, సీపీఐ పట్టణ కార్యదర్శి మల్లె పాకయ్య, కన్నా, నాయకులు పోలేపాక వెంకన్న, ఏఐసీటీ, ఏఐటీయూసీ నాయకులు నారాయణ, అంజి, రమేష్, శీను, యుగంధర్, సైదులు వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని సర్క్యూట్ హౌస్ లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం గంగపుత్ర సంఘం నయీం నగర్ వారి నూతన సంవత్సర 2024క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు ముద్రగడ రాజేంద్రప్రసాద్, గరిగె నరేంద్ర పాల్, మాజీ కార్పొరేటర్ కూర సురేందర్, కాపరబోయిన చందర్ రావు, పాక శ్రీనివాస్, గుండు కిషన్, మంగలి పల్లి మల్లయ్య, గబ్బెట శ్రీనివాస్, చేతి శ్రీనివాస్, ముద్రగడ సుమంత్, ముద్రగడ సోమేశ్వర్, మంగలిపల్లి రోహిత్, డోలి నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పేదింటి ఆడపిల్ల పెళ్లిళ్లకు భారం కాకుండా ప్రభుత్వాలు చొరవ చూపి వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు జరుపుతున్నాయని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. మంగళవారం నగరంలోని అబ్నూస్ ఫంక్షన్ హాల్ లో తూర్పు నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల వారికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద మంజూరైన చెక్కులను మంత్రి కొండా సురేఖ అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. 40వ డివిజన్ లోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు స్థానిక డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి, ఖిలా వరంగల్ మండల తహసీల్దార్ బండి నాగేశ్వరావులు చెక్కులను అందజేశారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆర్ఐ ఆనంద్ కుమార్, వీఆర్ఏ అన్నం సదానందం, నాయకులు మరుపల్ల గౌతం, వంగర సురేశ్‌లు ఉన్నారు.

## ఎస్సీ, ఎస్టీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి



**వరంగల్ వాయిస్, మరిపెడ :** మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ ని గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్ నాయక్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, లాయర్ కొప్పుల రమేష్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జిన్నా లచ్చయ్యలు మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించారు. ఎస్సీ, ఎస్టీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరారు.

## ఎమ్మెల్యే నాయినిని కలిసిన రెడ్ క్రాస్ సిబ్బంది



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడిగా ఇటీవల ఎన్నికైన నాయిని రాజేందర్ ని హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియపరిచారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సిబ్బందికి తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యుడు ఈవీ శ్రీనివాస్ రావు, రెడ్ క్రాస్ సిబ్బంది ఎ.సురేష్, బి.కరుణ శ్రీ, గుల్లెపెల్లి శివకుమార్, యం. సురేష్, యం.ఆనంద్, సీహెచ్.రమేష్, బి.వాహిని, జి.సునీత, జి.గంగాధర్, భరత్, శ్రీకాంత్, నరసింహ చారి పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలపై అధికారులు అవగాహన కల్పించాలి



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన అందించే విధంగా ఇందిరమ్మ అభయహస్తం కింద ఆరు గ్యారెంటీలు ఇచ్చిన విధంగా ప్రతి కుటుంబానికి ఈ ఆరు గ్యారెంటీలు అందాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని కాంగ్రెస్ నాయకుడు మాడుగుల సంపత్ కుమార్ అన్నారు. దీనిని అన్ని వర్గాల ప్రజలు ఈనెల 28 నుంచి ప్రతి గ్రామ పంచాయతీలో అప్లికేషన్ పెట్టుకునేలా అధికారులు ప్రజలకు వివరించాలని, ప్రతి గ్రామంలో ఆరు గ్యారెంటీలు అమలు పరచడంలో తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలందరూ పాల్గొనాలని కాంగ్రెస్ నాయకుడు మాడుగుల సంపత్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా పౌర్ణమి సత్యనారాయణ వ్రతం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గలో ప్రసిద్ధిగాంచిన రంగనాథ స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా ప్రతి నెల నిర్వహించే సత్యనారాయణ స్వామి వ్రతాన్ని మంగళవారం రంగనాథ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగనాథ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వంగరి రవి, ప్రధాన కార్యదర్శి చిలుపూరి సురేష్, కోశాధికారి సుల్తాన సమ్మక్క, ఉపాధ్యక్షురాలు కోలా కవిత, కూరపాటి రోజా, మంచాల సుజన, దేవాలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, విక్కీ భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీరాముల పుష్పలీల, మౌటం శ్రీనివాస్, వంగరి సమ్మయ్య, కూరపాటి రవికుమార్, గడ్డం భాస్కర్, తదితర భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా వేం నరేందర్ రెడ్డి, పూర్ణచందర్ జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మండల కేంద్రంలోని ప్రభుత్వ గెస్ట్ హౌస్ లో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు సలుగు పూర్ణచందర్ జన్మదిన వేడుకల్లో మాజీ జడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ అధ్యక్షుడు కుమ్మరి కుంట్ల మౌనేందర్, మాజీ ఎంపీటీసీ గుగులోతు నరేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గుగులోత్ యాకూబ్, సీనియర్ నాయకులు గడ్డం అరుణ్ కుమార్, మంచాల వెంకన్న, హెచ్ మల్లేష్, చిలుకూరు వెంకటేశ్వర్లు, ఆకుల కొమురెల్లి, సలుగు హనుమంతు, సలుగు బ్రహ్మయ్య, ఆకుల నరసయ్య, ఎస్కే అజ్గర్ అలీ, డాక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు, బిట్ల రామయ్య, వెన్నం దామయ్య, కొట్టే సోమయ్య, మామిడాల లోకేష్ లాల్ సింగ్, బొల్లంపల్లి వెంకటయ్య, శీలం కుమార్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తబ్లిఘీ జమాత్‌కు నిధుల కేటాయింపు సిగ్గుచేటు

### బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.శివకుమార్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సౌదీ, ఇరాన్ వంటి ముస్లిం రాజ్యాలు సహా ఐదు దేశాలు నిషేధించిన తబ్లిఘీ జమాత్ సంస్థ ప్రపంచ దేశాలలో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందన్న కారణాలతో ఈ సంస్థను నిషేధించారు. అయితే ప్రపంచంలో ఇస్లాంకు ప్రతినిధులుగా చెప్పుకునే దేశాలే తబ్లిఘీ జమాత్ ను నిషేధిస్తుంటే భారత్ లో మాత్రం కాంగ్రెస్ పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో ఆ సంస్థకు ప్రభుత్వం తరఫున నిధులు అందడం అది కూడా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నెలరోజుల లోపే ఈ సంస్థకు నిధులు కేటాయించడం సిగ్గుచేటని బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్ మండిపడ్డారు. ఈ సంతర్భంగా ఆయన మాట్లాడుతూ తబ్లిఘీ జమాత్ 2024 జనవరి 6 నుంచి 8 రకు వికారాబాద్ జిల్లా, పరిగి మండలం, నేమత్ నగర్ గ్రామంలో ముస్లింల సమ్మేళనానికి ఏర్పాటు చేసింది. దీనికి ప్రభుత్వం తరఫున ఏర్పాట్ల కోసం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2కోట్ల 40 లక్షల రూపాయలను మంజూరు చేసింది.

## బ్రాహ్మణవాడలో లక్ష రామనామ జప యజ్ఞం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బ్రాహ్మణవాడలోని బ్రాహ్మణ భవన్ లో పరశురామ్ దళ్ ఆధ్వర్యంలో మంగళవారం అయోధ్య రామ మందిరానికి ప్రాణ ప్రతిష్ఠ విజయవంతం కావాలనిచ, శక్తి చేకూరాలని లక్ష రామనామ జప యజ్ఞాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ హాజరై మాట్లాడుతూ రాముడి పేరు జపించే ప్రతి ఒక్కరిలో నర నారాన రామ శబ్దం ప్రవహిస్తుందని, కాబట్టి వందలాది మంది జనులలో రామ శబ్దాన్ని నింపి ఆ ధ్వని అయోధ్య దాకా చేరవేర్చాలన్నారు. ఇటువంటి ఆధ్యాత్మి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని అధ్యక్షుడు వెంకటరమణ చార్యులు , ఉపాధ్యక్షుడు శ్రీ వర్ధన్ చార్యులు, ముఖ్య సలహాదారులు గంగు మణికంఠ శర్మ అవధాని, కన్వీనర్ మేఘశ్యామ్, కోశాధికారి దత్తు, కార్యదర్శి చందు, సహాయ కార్యదర్శి శ్రీను , సోషల్ మీడియా ఇంచార్జి ఠాగూర్ లాంటి ఎంతోమందిని కలుపుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు తోట పవన్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణకు పక్కా ప్రణాళిక

### జిల్లా కలెక్టర్ శశాంక



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదు పథకాలపై ఈ నెల 28 నుంచి గ్రామపంచాయతీ మున్సిపల్ వార్డులలో దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతామని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. మంగళవారం ఐడీఓసీలోనే కలెక్టర్ కాన్ఫరెన్స్ సమావేశంలో ప్రజా పాలన కార్యక్రమం అమలుకు చేపట్ట వలసిన పలు అంశాలను రూపొందించవలసిన ప్రణాళిక పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు చేపట్టనున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజల చెంతకు తీసుకు వెళ్లేందుకు పక్కా ప్రణాళిక వెళ్లాలని అధికారులకు సూచించారు. ప్రతి కుటుంబానికి ఒక దరఖాస్తు అందేలా రోజుకు రెండు గ్రామాలు చొప్పున ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులలోనూ సమావేశాలు ఏర్పాటు చేయాలని, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని సూచిస్తూ ప్రతి పంచాయతీలోనూ వారం వరకు దరఖాస్తులు తీసుకుంటామని ప్రజలకు తెలియ చెప్పాలన్నారు. ప్రతి దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ జతపరిచి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ చొప్పున ఐదు కౌంటర్స్ ప్రతి పంచాయతీలో ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట జనాభా ప్రాతిపదికన అదనపు కౌంటర్లు కూడా ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఇతర పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించేందుకు జనరల్ కౌంటర్ ను కూడా ఒకటి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 28, 29 తేదీలలో చిన్న గ్రామపంచాయతీలు తీసుకొని 30వ తేదీ నుంచి రెండో తారీకు వరకు పెద్ద గ్రామపంచాయతీలు తీసుకోవాలన్నారు. ప్రతి సమావేశంలోనూ ప్రభుత్వం రూపొందించిన ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా మరో ఫ్లెక్సీని గ్రామ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయాలన్నారు .ప్రతి సమావేశానికి ముందుగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అందులో దరఖాస్తులు నింపని వారికి నింపడం, అడిగిన వాళ్లకు సలహాలు ఇవ్వాలని అన్నారు. త్రాగునీటి ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అదేవిధంగా వీల్ చైర్ ను కూడా సిద్ధంగా పెట్టుకోవాలన్నారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ప్రతి వార్డులోను వార్డు వారీగా సమావేశాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రతి రోజు గ్రామానికి ఉదయం 7 గంటలకు చేరుకోవాలని సూచించారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు సమావేశాలు నిర్వహించడం, దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. దరఖాస్తులను ప్రభుత్వమే ప్రజలకు అందజేస్తుందన్నారు. కుర్చీలు ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్ల సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలనపై ప్రతి గ్రామంలోను, మున్సిపల్ వార్డులలో విస్తృత ప్రచారం చేపట్టాలని, దండోరా వేయించాలని, టామ్ టామ్ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇది నాలుగు నెలలకు ఒకసారి సమావేశం ఉంటుందని తెలియజేయాలన్నారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రశీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జడ్పీ సీఈవో రమాదేవి, డీఆర్డీఏ పీడీ సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తాసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఎంఈఓలు, డిప్యూటీ తాసిల్దారులు , వ్యవసాయ శాఖ అధికారులు మిగతా మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



**వరంగల్ వాయిస్, మరిపెడ :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో అనేక కేసులను ఎదుర్కొన్న ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన మలి దశ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని డోర్నకల్ శాసనసభ్యుడు జాటోత్ రామచంద్రనాయక్ కు మరిపెడ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత మలిదశ ఉద్యమకారులకు సరైన గుర్తింపు లేదని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తెలంగాణ ఉద్యమకారులను 250గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి, వారికి గౌరవ భృతి అందిస్తామని పేర్కొనడం జరిగిందని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఉద్యమకారులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమ ఐక్యవేదిక నాయకులు లింగాల మహేష్ గౌడ్, బోడపట్ల వెంకన్న, మారగాని బాలకృష్ణ, బోడపట్ల సతీష్, అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మంత్రిగా వరంగల్ జిల్లా ఇంఛార్జి మంత్రిగా మొట్ట మొదటి సారి జిల్లాకు విచ్చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వర్ధన్నపేట టౌన్ లో శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు బొకే అందజేసి శాలువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు.

## ప్రజా పాలన అవగాహన సదస్సు




**వరంగల్ వాయిస్, పరకాల :** మున్సిపాలిటీ ఆఫీసులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ మాట్లాడుతూ పరకాల మున్సిపల్ పరిధిలో ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమంలో అందరు పాల్గొనాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషు, కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, ఒంటేరు చిన్న సారయ్య, పోరండ్ల సంతోష్, దామెర మొగిలి, నల్లెల్ల జ్యోతి అనిల్, అడప రాము, పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానందం గౌడ్, శనిగరపు రజిని నవీన్, ఏకు రాజు, పంచగిరి జయమ్మ, కోఆప్షన్ మెంబర్ ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, మున్సిపల్ ఆఫీసర్లు, విద్యుత్, వ్యవసాయ శాఖ, వార్డు ఆఫీసర్లు, అంగన్ వాడీ టీచర్లు, మెప్మా సిబ్బంది, ఆర్పీలు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం జిల్లా కమిటీ ఎన్నిక



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీని అఖిల భారత పద్మశాలి సంఘం (పరిశ్రమలు–వ్యాపార విభాగం) ఉపాధ్యక్షుడు అనుమాండ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా బొమ్మ వెంకటేశ్వర్లు ,అధ్యక్షుడిగా వన్నాల సాగర్, ప్రధాన కార్యదర్శి చెల్లమల్ల కిరణ్, కోశాధికారి నక్క రవికుమార్, గౌరవ సలహాదారులుగా ముల్క కృష్ణమూర్తి, అనుమాండ్ల వెంకటేశ్వర్లు, కోమాకుల రాజేశ్వర్ లు నియమితులయ్యారు. నియమితులైన నూతన కార్యవర్గం ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి అహర్నిశలు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుల బాంధవులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
మంగళవారం 26, డిసెంబర్ 2023
www.warangalvoice.net

# ప్రభుత్వ హామీలను నిష్పక్షపాతంగా అమలు చేస్తాం

## దరఖాస్తుల స్వీకరణకు భద్రత ఏర్పాటు

## జిల్లా ఎస్పీ గౌష్ ఆలం



**వరంగల్ వాయిస్, ములుగు :** ప్రభుత్వ ప్రాధాన్యతలు, వాగ్దానాల అమలు, పరిపాలనను ప్రజలకు చేరువ చేయడం, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమం వంటి అంశాలను ప్రజలకు చేరవేసే కార్యక్రమంలో భాగంగా మంగళవారం ములుగు జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ అధికారులచే తన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆర్థిక సాధికారత ద్వారా సామాజిక న్యాయాన్ని నిర్ధారించడం, ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లి, పేద, బడుగు బలహీన వర్గాలకు సుపరిపాలన ఫలాలను పంచి "ప్రజా పాలన" అందించాలని, వాటి అమలుకు ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను నిష్పక్షపాతంగా అమలు చేస్తామని ఆయన తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నందున ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతల నిర్వహణపై జిల్లా పోలీస్ అధికారులతో చర్చించడం జరిగిందని తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆరు హామీల అమలుపై ఇచ్చిన నిర్దేశాలను జిల్లా పోలీస్ అధికారులకు క్షుణ్ణంగా వివరించడం జరిగిందని, ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలో అమలు జరుగు విధంగా ములుగు జిల్లా పోలీస్ యంత్రాంగం సన్నద్ధంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ ములుగు అశోక్ కుమార్, ఏఎస్పీ ఏటూరునాగారం సిరి శెట్టి సంకీర్త్, అదనపు ఎస్పీ సదానందం, డీఎస్పీ ములుగు రవీందర్, ములుగు, పసర, ఏటూరు నాగారం సీఐలు రంజిత్, శంకర్, రాజు, కమ్యూనికేషన్ సీఐ రోహిత్, ఆర్ఐ అడ్మిన్ సతీష్, ఎస్ఐలు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా దత్త జయంతి

## వైభవంగా తైలాభిషేకం

## దత్త హోమం, అన్నదానం

## హాజరైన వేలాదిమంది భక్తులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఆదిగురు దత్తాత్రేయ స్వామీ జయంతి వేడుకలు మంగళవారం వరంగల్ దత్త క్షేత్రంలో కన్నుల పండువగా జరిగాయి.. ఉదయం సుప్రభాతం సేవతో ప్రారంభమైన దత్త జయంతి వేడుకలు కొనసాగినాయి. ఉదయం 9 గంటలకు భక్తులచే దత్త స్వామీ ఉత్సవ మూర్తికి అభిషేకం నిర్వహించరు ఉదయం 10గంటలకు పౌర్ణమి దత్త స్వామీ జయంతి సందర్భంగా దత్త హోమం నిర్వహించారు. పూర్ణహుతి జరిగిన అనంతరం పెద్ద ఎత్తున భక్తులు హాజరు కాగా మధ్యాహ్నం 12గంటలకు సుగంధ ద్రవ్యములతో మూల మూర్తి వరద దత్తాత్రేయ స్వామికి ఆలయ అర్చకులు రాపాక గోపి కృష్ణ అభిషేకం నిర్వహించారు. అనంతరం మహా అలంకరణ మహా నైవేద్యం మహా మంగళ హారతి గావించారు. దత్త స్వామీ భజనలు, దివ్య నామసంకీర్తనలతో వైభవంగా వేడుకలు జరిగాయి. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగింది. అనంతరం దాదాపు 3000వేల మందికి అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం ట్రస్ట్ సభ్యులు, భక్తులు, వలంటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రోబోటిక్-లైవ్ ఎక్సాటిక్ బర్డ్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని ఇస్లామీయా కళాశాల మైదానంలో సోమవారం సాయంత్రం అంతర్జాతీయ రోబోటిక్ -లైవ్ ఎక్సాటిక్ బర్డ్స్ ఎగ్జిబిషన్ ను తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ప్రారంభమైంది. ప్రారంభం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు దోహద పడే పక్షులు, జంతువులను, దేశంలోని విభిన్న సంస్కృతులను ప్రతిబింబించే రకరకాల వస్తువులు ఒకే వేదికపై ఏర్పాటు చేయడం నిజంగా గొప్ప విషయమని ఆమె నిర్వాహకులను అభినందించారు. ఈ ఎగ్జిబిషన్ ను నగర ప్రజలు సందర్శించి మానసిక ఉల్లాసాన్ని పొందాలని సూచించారు. నిర్వాహకులు అస్లాం మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ ప్రతిరోజూ సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 10గంటల వరకు ప్రదర్శన ఉంటుందని చెప్పారు. ఈ ఎగ్జిబిషన్ లో ప్రత్యేక ఆకర్షణగా ఎక్సాటిక్ లైవ్ బర్డ్స్, 50 రకాల అంతర్జాతీయ రోబోటిక్ పక్షులు, జంతువులు ప్రదర్శనలో ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే లేటెస్ట్ టైప్ అమ్యూజ్ మెంట్ పార్క్ లో క్రాస్ వీల్, జాయింట్ వీల్, టొరాటొరా, డ్రాగన్ ట్రైన్ లతో పాటు 100కు పైగా గృహోపకరణ వస్తువులు, స్త్రీ అలంకార, పిల్లల ఆట వస్తువులు, రకరకాల రుచికరమైన తిను బండారాలైన డిల్లీ పాపడాలు, సిమ్లా మిర్చి, చాట్ బండార్, శీతల పానీయాలు కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో నజీబ్ ఇమ్రాన్, మేనేజర్లు రాజేంద్రప్రసాద్, ఫిరోజ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్, కొక్కుల సతీష్, మండల సురేష్, సయ్యద్ వసీమ్, అజీజ్ మీర్జా, స్థానిక పోలీస్ అధికారులు ఉన్నారు.

# విభజన హామీలను మోదీ దృష్టికి తీసుకెళ్లాం

## సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి



**వరంగల్ వాయిస్, ఢిల్లీ :** విభజన చట్టంలో హామీలను మోదీ దృష్టికి తీసుకెళ్లామని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని ప్రధానికి కోరినట్లు వారు తెలిపారు. గత ప్రభుత్వం తెలంగాణ సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బయ్యారం ఉక్కు కర్మాగారం విషయాన్ని మోదీ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కోరినట్లు వారు చెప్పారు. పాలమూరు, రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని కోరామన్నారు. ఐఐఎంను తెలంగాణలో ఏర్పాటు చేయాలని, సైనిక స్కూల్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశామని వారు తెలిపారు.



# దేవాలయ అభివృద్ధికి సహకరించండి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మంగళవారం హనుమకొండలో వారి గృహంలో శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సామల భిక్షపతి కలిశారు. శాయంపేట ఆరు శతాబ్దాలు చరిత్ర కలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ అభివృద్ధికి సహకరించాలని మంత్రి ఆయన కోరారు. దీనికి ఆమె స్పందిస్తూ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సామల భిక్షపతి తెలిపారు.

# కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తా

## సమస్యలు పరిష్కరించటమే ప్రధాన లక్ష్యం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** సింగరేణి వ్యాప్తంగా జరుగుతున్న కార్మికుల ఎన్నికల్లో భాగంగా భూపాలపల్లి సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. కార్మిక సంఘాలు, కార్మికుల హక్కుల కోసం నిర్వహిస్తున్న ఈ ఎన్నికల్లో కార్మికులు ఐఎన్టీయూసీ గడియారం గుర్తుకు ఓటెయ్యాలని ఆయన కోరారు. ప్రతి కార్మికుడికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రతి సమస్యను పరిష్కరిస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను పూర్తిస్థాయిలో నెరవేరుస్తామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికులకు అనేక సందర్భంలో అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. మాపై నమ్మకంతో ఐఎన్ టీయూసీ సంఘంలో చేరిన కార్మిక సోదరులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి కార్మికుడికి అండగా కాంగ్రెస్ పార్టీ, ఐఎన్ టీయూసీ కార్మిక రంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

# కల్యాణ లక్ష్మి చెక్కుల అందజేత



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ అబ్బూస్ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం 42వ డివిజన్‌కు సంబంధించిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఖిలా వరంగల్ తహసీల్దార్ నాగేశ్వర్ రావుతో కలిసి 42వ వడివిజన్ కార్పొరేటర్ "గుండు చందన పూర్ణచందర్." పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

# మాస్ లుక్‌లో  చైతూ తండేల్




టాలీవుడ్‌లో త్వరలో సందడి చేయబోతున్న క్రేజీ కాంబోల్లో ఒకటి అక్కినేని నాగచైతన్య –చందూ మొండేటి. తాజాగా ఈ ఇద్దరూ రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తండేల్ మూవీ చేస్తున్నారని తెలిసిందే. ఈ చిత్రంలో కోలీవుడ్ భామ సాయిపల్లవి  ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ షూటింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. లైట్స్ ఆన్.. స్టార్ట్ కెమెరా.. యాక్షన్ అంటూ తండేల్ షూటింగ్ మొదలుపెట్టేసింది చైతూ టీం. నాగచైతన్య, ఇతర నటీనటులపై వచ్చే సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. తండేల్‌లో లవ్‌స్టోరీ తర్వాత చైతూ, సాయిపల్లవి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ మూవీలో సాయిపల్లవి శ్రీకాకుళం అమ్మాయిగా కనిపించనుంది. ఇప్పటికే తెలంగాణ యాసలో వినోదాన్ని పంచిన సాయిపల్లవి.. ఈ సారి శ్రీకాకుళం యాసలో పక్కా విలేజ్ గాళ్‌గా ఎలా అలరిస్తుందనేది చూడాలి మరి. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా ఈ చిత్రం వస్తున్నట్టు సమాచారం. చైతూ కెరీర్‌లోనే అత్యధికంగా రూ.70 కోట్ల భారీ బడ్జెట్‌తో వస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ టాక్. తండేల్‌కు అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. టాప్ బ్యానర్ గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. కార్తికేయ, సవ్యసాచి, కార్తికేయ 2, ప్రేమమ్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న చందూమొండేటి నుంచి వస్తున్న సినిమా కావడం.. శ్రీకాకుళం బ్యాక్ డ్రాప్ స్టోరీ అవడంతో సినిమాపై అంచనాలు పెరిగిపోతున్నాయి.

# క్లీంకారతో  బిజీగా చరణ్ దంపతులు



రామ్ చరణ్ , ఉపాసన కామినేని దంపతులు ఇప్పుడు క్లీంకారతో బిజీగా ఉన్నారు. వీళ్ళిద్దరూ చాలామంది దంపతులకి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. అలాగే ఇద్దరూ తమ వ్యక్తిగత పనులతో ఎంతో బిజీగా ఉంటూ కూడా పాప క్లీంకార కోసం ఇద్దరూ తమ కాలాన్ని వెచ్చిస్తున్నారు. అలాగే పండగలు వచ్చినప్పుడు కుటుంబ సభ్యులతో కాలం గడుపుతున్నారు, అందుకే వీళ్ళిద్దరూ బెస్ట్ కపుల్ అనే కాకుండా, బెస్ట్ పేరెంట్స్ అని కూడా అందరూ అంటున్నారు.  క్రిస్మస్ పండగ సందర్భంగా రామ్ చరణ్, ఉపాసన ఇద్దరూ తమ పాపతో ఈ పండగని ఆనందంగా జరుపుకున్నారు. ఉపాసన తన ఇన్ స్టాగ్రామ్ లో కొన్ని ఫోటోస్ షేర్ చేశారు. అందులో రామ్ చరణ్, ఉపాసన పాపతో వున్న ఫోటోస్ కాకుండా, అల్లు అర్జున్, స్నేహ దంపతులతో వున్న ఫోటోస్ కూడా షేర్ చేశారు. అలాగే మెగా కుటుంబానికి సంబదించిన అందరితో క్రిస్మస్ పండగ ఎంత బాగా చేసుకున్నారు అన్న విషయం కూడా చెప్పడానికి అందరితో ఒక ఫోటో షేర్ చేశారు. స్నేహితురాలు అయిన నమ్రత శిరోద్కర్ తో కూడా వున్న ఫోటోని షేర్ చేశారు ఉపాసన. కుమార్తెతో వున్న ఫోటో ఇప్పుడు బాగా వైరల్ అవుతోంది అని అంటున్నారు.




# అంబాజీపేట మ్యారేజి బ్యాండు



కలర్‌ఫొటో ఫేం సుహాస్ కాంపౌండ్ నుంచి వస్తున్న చిత్రాల్లో ఒకటి అంబాజీపేట మ్యారేజి బ్యాండు.  దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో శివానీ నగరం హీరోయిన్‌గా నటిస్తోంది. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచుతున్నాయి. ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన గుమ్మా సాంగ్ కూడా నెట్టింట వైరల్ అవుతోంది. కాగా ఈ సినిమా రిలీజ్ అప్‌డేట్‌పై క్లారిటీ ఇచ్చేసింది సుహాస్ టీం.  మూవీని వచ్చే ఫిబ్రవరి 2న విడుదల చేస్తున్నట్టు తెలియజేస్తూ కొత్త పోస్టర్‌ను షేర్ చేశారు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. హీరోహీరోయిన్ల మధ్య సరదా లవ్ ట్రాక్‌తో సాగుతున్న గుమ్మా సాంగ్ మ్యూజిక్ లవర్స్ ను ఇంప్రెస్ చేస్తుండగా.. మేకింగ్ వీడియో సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. సుహాస్ టీజర్‌లో ఓ వైపు హెయిర్ సెలూన్ నడిపిస్తూ.. మరోవైపు మ్యారేజి బ్యాండు టీంలో కలిసి పనిచేస్తూ.. శివానీతో లవ్‌లో పడే యువకుడిగా ఫన్, సీరియస్‌గా ఎంటర్‌టైన్ చేయనున్నట్టు తెలియజేశాడు డైరెక్టర్. హీరోహీరోయిన్ల ఫన్నీ లవ్ ట్రాక్, ఇతర సీరియస్ అంశాల చుట్టూ తిరిగే స్టోరీతో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేశాడు. సుహాస్ అండ్ మ్యారేజ్ బ్యాండ్ టీం సాగించే ఫన్ రైడ్‌తో సినిమా ఉండబోతున్నట్టు టీజర్‌తో తెలిసిపోతుంది. ఈ మూవీలో పుష్ప ఫేం జగదీశ్ ప్రతాప్ బండారి, గోపరాజు రమణ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# విడుదలకు సిద్ధంగా డెవిల్

సినీ లవర్స్.. ఈ డిసెంబర్ నెలను ఎంతగానో ఎంజాయ్ చేశారు. పాన్ ఇండియా రేంజ్‌లో యానిమల్, డంకీ, సలార్ వంటి భారీ బడ్జెట్ చిత్రాలు విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టిన సంగతి తెలిసిందే. దీంతో ఇప్పుడు అందరి దృష్టి నందమూరి కళ్యాణ్ రామ్ స్పై థ్రిల్లర్ 'డెవిల్' సినిమాపై పడింది. ఈ ఏడాది భారీ అంచనాలతో వచ్చిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు అలాంటి అంచనాలతో 'డెవిల్' రానుండటంతో అందరిలో ఆసక్తి నెలకొంది.గత ఏడాది బింబిసార వంటి సోషియో ఫాంటసీ చిత్రంతో బ్లాక్ బస్టర్ సాధించాడు కళ్యాణ్ రామ్. ఈ ఏడాదిని 'డెవిల్'తో ఘనంగా పూర్తి చేయాలనుకుంటున్నాడు. ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన పాటలు, టీజర్, ట్రైలర్‌లకు అద్భుత స్పందన లభించింది. బ్రిటీష్ కాలంలో గూఢచారి ఎలా ఉండేవారనే విషయాన్ని అసలు ఎవరూ ఊహించలేరు. అలాంటి కొత్త విషయాన్ని డెవిల్ మూవీలో ఆవిష్కరిస్తుండటం విశేషం. సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తి చేసుకున్న ఈ చిత్రం యు/ఎ సర్టిఫికేట్‌ను పొందింది. 2 గంటల 26 నిమిషాలుగా డెవిల్ రన్ టైమ్‌ను ఫిక్స్ చేశారు. ప్రతి ఫ్రేమ్‌ని రిచ్‌గా అప్పటి బ్రిటీష్ కాలాన్ని ఆవిష్కరిస్తూ రూపొందించారు. మేకింగ్ పరంగా బడ్జెట్ విషయంలో నిర్మాత అభిషేక్ నామా ఎక్కడా రాజీపడలేదని స్పష్టమవుతోంది. సౌందర్ రాజన్ సినిమాటోగ్రఫీ, గాంధీ నడికుడికర్ ఆర్ట్ వర్క్ ఆకట్టుకుంటున్నాయి. హర్షవర్ధన్ రామేశ్వర్ అందించిన నేపథ్య సంగీతం వీటన్నింటినీ నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్లేలా ఉంది. డెవిల్ సినిమా ఈ నెల 29న తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీకాంత్ విస్సా మాటలు, స్క్రీన్ ప్లే, కథను అందించారు. తమ్మిరాజు ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు.



# నిరుపేదల కళ్లల్లో వెలుగులు నింపుతాం

**మంత్రి కొండా సురేఖ**
**గ్రేటర్ పరిధిలో సుడిగాలి పర్యటన**
**కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేదింటి ఆడపడుచుల పాలిట వరమని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అబ్బూస్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం పలు డివిజన్ల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని సంబంధిత అధికారులతో కలిసి రూ.2.78 కోట్ల విలువ కలిగిన 278 చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో అప్పు చేసి ఆడ పిల్ల పెళ్లి చేయాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ఆడపిల్లలు తల్లిదండ్రుల భరోసాతో మనోధైర్యంతో బతకవచ్చున్నారు. ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు పర్చుటకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న చెక్కులు వీలైనంత త్వరలో మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. అందరికీ సమాన న్యాయం చేయడం, నిరుపేదల కుటుంబాల్లో వెలుగులు నింపడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ముందుకు పోతున్నామని మంత్రి చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకువచ్చి గతంలో ఎలాగైతే రేషన్ షాపుల్లో వస్తువులు పంపిణీ చేయడం జరిగిందో ఇండ్లు, రోడ్లు, మురుగుకాలువలు, విద్యుత్ సంబంధిత అంశాలపై స్థానికంగా ఉండే నాయకులతో చర్చించి ప్రణాళికలు తయారు చేసుకుని దశలవారీగా అభివృద్ధి చేసే దిశగా ముందుకు పోతున్నామన్నారు. ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన కొనసాగుతుందని, ఆరు గ్యారెంటీల్లో అవసరమైన మీ సమస్యలపై అధికారులు గ్రామాలలో నిర్వహించే గ్రామసభల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, పోశాల పద్మ, గుండు చందన పూర్ణ చందర్, కావేటి కవిత, చింతాకుల అనిల్, సురేష్ జోషి, గుండేటి నరేందర్, తహసీల్దార్లు ఇక్బాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాపాలన అందించాలి

**అధికారులు అంకితభావంతో పనిచేయాలి**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు అన్ని పని దినాల్లో ప్రజాపాలన గ్రామ, వార్డు సభల నిర్వహణ ప్రాణాలికా బద్ధంగా జరగాలని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధల శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులకు సూచించారు. హనుమకొండ కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో కలసి ప్రజాపాలనపై ఉమ్మడి వరంగల్ జిల్లాల కలెక్టర్లు, సీపీ, ఎస్పీలు, ఉన్నత స్థాయి అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అధికారులు ఐక్యంగా, అంకితభావంతో పనిచేసి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రతి రోజు రెండు షిఫ్టులలో గ్రామసభలు నిర్వహించి మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ప్రతి మండలంలో అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు ముందుగానే దరఖాస్తు నింపుకొని గ్రామ సభకు వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, ప్రతి ఒక్కరికి 5నుంచి 10 నిమిషాలు కేటాయించాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగుల పాత్ర చాలా కీలకమన్నారు. జిరాక్స్ సెంటర్ లలో కూడా ఎక్కువ మొత్తం వసూలు చేయకుండా



చూడాలన్నారు. ఇబ్బందులు లేకుండా తగినన్ని కౌంటర్లు ఏర్పాటు చేయాలని, ప్రతి దరఖాస్తు దారుడికి రశీదు అందజేయాలన్నారు. అనంతరం ప్రతి ధరఖాస్తును కంప్యూటర్ లో నమోదు చేయాలన్నారు. హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్జిల్లా వివరాలు అందించారు. శాంతి భద్రతల వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరించారు. మునిసిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా గ్రేటర్ పరిధిలోన 66 వార్డుల వివరాలను తెలియజేశారు.

### అర్హులను మిస్ చేయొద్దు..: మంత్రి కొండా సురేఖ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన పథకాన్ని అధికారులు సమర్థవంతంగా పూర్తి చేయాలని మంత్రి కొండా సురేఖ కోరారు. ఎట్టి పరిస్థితుల్లో అర్హులను మిస్ చేయొద్దన్నారు. అదే ప్రతి దరఖాస్తును స్వీకరించడంతోపాటు వారికి సీరియల్ నెంబర్ తో కూడిన రిసిప్ట్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వానికి కళ్ళు.. చెవులు ప్రభుత్వ అధికారులే అన్నరు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను చిత్తశుద్ధితో అమలు అయ్యేలా కృషి చేయాల్సిన బాధ్యత వారిదే అన్నారు.



# కాలం చేసిన అనంత మల్లయ్య శర్మ

**వరంగల్ వాయిస్, కాజీపేట :** శ్వేతార్క మూల గణపతి దేవాలయ వ్యవస్థాపకులు, భద్రకాళీ దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి, బ్రహ్మశ్రీ అయినవోలు అనంత మల్లయ్య శర్మ సిద్ధాంతి సోమవారం హైదరాబాదులోని మెడికవర్ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారు. కాజీపేట మండలంలోని విష్ణుపురి కాలనీలో స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయాన్ని ఆయన ఏర్పాటు చేసి ప్రజల్లో భక్తి భావాన్ని నింపారు. ఆయన మృతి వార్త విని కాజీపేట వాసులే కాకుండా చుట్టు పక్కల వారు కంటతడి పెట్టారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. కాగా అనంత మల్లయ్య శర్మ మరణానికి హాస్పిటల్స్ సిబ్బంది నిర్లక్ష్యం కారణమని శిష్యుడు మణిదీప్ ఆరోపించారు.

# బస్ సౌకర్యం కల్పించాలి

**మంత్రికి కాంగ్రెస్ నేత శామంతుల శ్రీనివాస్ వినతి**



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** అండర్ రైల్వే గేట్ ప్రాంత వాసులకి బస్ సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ నేత శామంతుల శ్రీనివాస్ మంగళవారం మంత్రి కొండా సురేఖను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారని గుర్తు చేశారు. ఈ క్రమంలో గతంలో ఉన్న బస్సు సర్వీసును మహిళల సౌకర్యార్థం పునరుద్ధరించాలని కోరారు. అండర్ రైల్వేగేట్ ప్రాంతం, చింతల్, శివనగర్, పెట్రోల్ పంపు, రంగశాయిపేట, ఊర్సు, కరీమాబాద్, ఎస్ ఆర్ ఆర్ తోట మీదుగా గతంలో బస్సు సౌకర్యం వుండేదని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వెంటనే స్పందించి, తక్షణమే బస్ డిపో రీజినల్ మేనేజర్ కు సమాచారం ఇచ్చి బస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# వృద్ధులకు డే కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి గోపాలపురం, ఓరుగల్లు వినియోగదారుల రక్షణ సమితి సభ్యులు మంగళవారం రాంనగర్ లోని మంత్రి కొండా సురేఖను స్వగృహములో కలుసుకొని శాలువాతో సత్కరించి జిల్లాకు సంబంధించిన ఉమ్మడి సమస్యలపై వినతి పత్రములు సమర్పించారు. తెలంగాణలో రెండో అతిపెద్ద నగరమైన త్రినగరిలో వయోవృద్ధులకు డేకేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోని అన్ని విభాగాల్లో వృద్ధుల సౌకర్యార్థం ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో ఉభయ సంస్థల కార్యదర్శి తేరాల యుగంధర్ నేతృత్వంలో గంటి సాంబయ్య, అనగం జనార్ధన్, వర్ధిల్లి మల్హాల్, గంగారపు యాదగిరి, పిట్టల సాంబయ్య, మార్త రవీందర్ గౌడ్, జి.రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీరామ అక్షింతల శోభా యాత్ర



**వరంగల్ వాయిన్, వరంగల్ :** హనుమకొండలో శ్రీరామ అక్షింతల శోభా యాత్ర కన్నుల పండువగా సాగింది. అయోధ్య నుంచి తెచ్చిన శ్రీరామ్ లలా పూజిత అక్షంతల వితరణ జనజాగరణ కార్యక్రమం 2024 జనవరి 1 నుంచి 15 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం అశోక హెూటల్ సమీపంలోని జగదీష్ ఆలయం నుంచి శ్రీరామ భక్తులు, మహిళలు, పెద్దలు, పిల్లలు, మేల తాళాలతో, కోలాటాలతో, భజన సంకీర్తనలతో రెడ్డి కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి తీసుకెళ్లారు. శ్రీరాముని అక్షింతలు, శ్రీరాముని ఫోటో, అయోధ్య తీర్థ క్షేత్ర వారి ఆహ్వాన పత్రిక ప్రతి బస్తీలోని ప్రతి ఇంటికి అందించనున్నారు. ఈ కార్యక్రమంలో నక్క రాజయ్య, మార్క సునీల్, గుల్లపెల్లి సదానందం, కానుగుల ఎల్లయ్య, వలుస అశోక్, రాజయ్య, వెంకటయ్య గౌడ్, తెరాల శ్రీధర్, కేశోజు వెంకట్, మరియు కృష్ణకాలని ప్రెసిడెంట్ వెంకట్ మరియు రెడ్డి కాలనీ, దుర్గకాలని, లోటస్ కాలనీ భక్తులు సుమారుగా 200 మంది పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com